
నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 4 | సంచిక: 24 | పేజీలు: 4 | వెల: రూ.4/- | గురువారం 24 సెప్టెంబర్ 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

## జూరాల ప్రాజెక్టుకు
# 3 టీఎంసీల నీటి విడుదల
## కర్ణాటక ప్రభుత్వం అంగీకారం






**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం)**

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని జూరాల జలాశయం పరిధిలోని రైతుల సాగునీటి అవసరాలు, తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎగువన ఉన్న కృష్ణా జలాలను విడుదల చేయాలని తెలంగాణ ప్రజాప్రతినిధుల బృందం కర్ణాటక ప్రభుత్వాన్ని కోరింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధుల బృందం బుధవారం కర్ణాటక డిప్యూటీ సీఎం (ఇరిగేషన్ మంత్రి) డి.కె. శివకుమార్‌తో ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మేఘారెడ్డి, జి మధుసూదన్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో నారాయణపూర్, ఆల్మట్టి జలాశయాల నుంచి జూరాలా ప్రాజెక్టుకు నీటి విడుదల అంశంపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణ ప్రాంత రైతుల పంటలను కాపాడేందుకు అత్యవసరంగా నీటిని విడుదల చేయాలని కోరగా, దీనికి కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. విడుతల వారీగా మొత్తం 3 టీఎంసీల నీటిని జూరాల ప్రాజెక్టుకు విడుదల చేసేందుకు డి.కె. శివకుమార్ అంగీకారం తెలిపారు. ఈ సమావేశంలో కర్ణాటక ఇరిగేషన్ శాఖ మంత్రి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మరోవైపు జూరాల ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోని పంటలను కాపాడేందుకు అధికారులు ఇప్పటికే నీటిని విడుదల చేయడం ప్రారంభించారు.



### బిఆర్ఎస్ ది దోపిడీ పాలన.. కాంగ్రెస్‌ది
# సంక్షేమ పాలన

**ప్రాజెక్టుల రీ డిజైన్ పేరుతో వేల కోట్లు దోపిడి**

**పులుసుబొంత ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడి**

**మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవంలో మంత్రి పొంగులేటి**

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం)**

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సాగునీటి ప్రాజెక్టులను రీ డిజైన్ ల పేర్లతో నిర్లక్ష్యం చేసి, వేలాది కోట్ల తెలంగాణ ప్రజల సొమ్మును దోచుకున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వాపురం మండలం మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి

..మిగతా 2లో




### రాష్ట్రాలకు ఇన్‌చార్జిల
# నియామకం

**28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు**

**తమిళనాడు ఇన్చార్జిగా రామ్ మాధవ్**

**కో ఇన్ చార్జిగా డీకే అరుణ నియామకం**

**ఒడిసా ఇన్ చార్జిగా పురంధేశ్వరి**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం)**

బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులకు అధిష్ఠానం రాష్ట్రాల బాధ్యతలను అప్పగించింది. 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు కొత్తగా ఇన్‌ఛార్జ్‌లు,కో-ఇన్‌ఛార్జ్‌లను నియమించింది. ఏపీకి ఇన్‌ఛార్జ్‌గా అరవింద్ భదౌరియా, తెలంగాణ ఇన్‌ఛార్జ్‌గా సునీల్ భన్సల్, సహ ఇన్చార్జులుగా రేఖ శర్మ, అభయ్ పాటిల్‌లను నియమించింది. ఈ మేరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పేరిట బుధవారం ఓ ప్రకటన విడుదలైంది. పశ్చిమ బెంగాల్ బాధ్యతలను కూడా

..మిగతా 2లో

# ఎస్ ఆర్-2026లో పారదర్శకతతో ఖచ్చితమైన పరిశీలన

**క్షేత్రస్థాయిలో ప్రక్రియను పరిశీలించిన సి ఈ ఓ సి. సుదర్శన్ రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం)**



జిల్లాలో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ -2026 ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకతతో, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.బుధవారం ఆయన జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సి. నారాయణ రెడ్డితో కలిసి నాగోల్ వార్డు కార్యాలయం, కుర్మి కాలనీ, శాతవాహన నగర్ కమ్యూనిటీ హాల్‌లను సందర్శించి క్షేత్రస్థాయిలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా ఓటర్ల వివరాల పరిశీలన, పాత ఓటర్ల జాబితాలతో మ్యాపింగ్ లేదు,క్రమరాహిత్యాలు వంటి కేటగిరీలపై ప్రత్యేక దృష్టి సారించాలని సి ఈ ఓ సూచించారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు కూడా అనవసరంగా జాబితా నుంచి తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అదే సమయంలో అనర్హులు, డూప్లికేట్ ఎంట్రీలు, చిరునామా మార్పులు తదితర అంశాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు.క్షేత్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, ప్రతి దరఖాస్తు, అభ్యంతరం, నోటీసు, ఫైల్ డిస్పోజల్ వివరాలను రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. అవసరమైన సందర్భాల్లో సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేసి, వారి అభ్యంతరాలు, వివరణలను నిబంధనల ప్రకారం పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ప్రతి బి ఎల్ ఓ, క్షేత్రస్థాయి సిబ్బంది తమ పరిధిలోని ఓటర్ల వివరాలను బాధ్యతాయుతంగా పరిశీలించాలని సి ఈ ఓ తెలిపారు. డోర్-టు-డోర్ వెరిఫికేషన్, డాక్యుమెంట్ల పరిశీలన, డేటా ఎంట్రీ, మ్యాపింగ్ తదితర ప్రక్రియల్లో ఖచ్చితత్వానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ఎదురయ్యే సాంకేతిక లేదా క్షేత్రస్థాయి సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి దశను సమర్థవంతంగా పూర్తి చేయాలని సి ఈ ఓ సూచించారు. నిర్దేశిత కాలపరిమితిలో ప్రక్రియను పూర్తి చేసేందుకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో ఎల్‌బీ నగర్ ఈ ఆర్ ఓ, జెడ్ వికాస్ మహాతో, సంబంధిత ఎన్నికల అధికారులు, బి ఎల్ ఓ లు , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### రైతులకు సాగునీరు అందించడంలో
# కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం



### మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

**ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రాజెక్టుల మోటార్లు ఆన్ చేసి వెంటనే నీరు విడుదల చేయాలి**

**రైతుల తరపున ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ నాయకుల ముందస్తు నిర్బంధాలు**

**మీడియా సమావేశంలో బిఆర్ఎస్ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు, ముఖ్య నాయకులు**

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23(నమస్తే ఉదయం)**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించడంలో తీవ్రంగా విఫలమైందని, వ్యవసాయానికి కనీసం 12 గంటలు కరెంట్ కూడ ఇవ్వలేని దయనీయ స్థితిలో ఉనదని మాజీ మంత్రి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తన్నీరు హరీష్ రావు విమర్శించారు.బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు తో కలిసి ఆయన

..మిగతా 2లో




### ఐదు రోజులు
# బ్యాంకుల బంద్

**బ్యాంకు యూనియన్లు, ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలం**

**సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల సమ్మె**

**న్యూఢిల్లీ సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం)**

దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ సేవలకు మరోసారి అంతరాయం ఏర్పడనుంది. బ్యాంకు యూనియన్లు, ప్రభుత్వ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు విఫలం కావడంతో, యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. ఫలితంగా సెప్టెంబర్ చివరి వారంలో వరుసగా ఐదు రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి. వారానికి ఐదు రోజుల పనిదినాలు, ఇతర పెండింగ్

..మిగతా 2లో



# హై అలెర్ట్..!

2లో..

### తీరం దాటిన వాయుగుండం

**మరో రెండు రోజులు వర్షాలు.. 48 గంటల పాటు అప్రమత్తత**



# ఇంటిపై పిడుగు.. తప్పిన పెను ప్రమాదం

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23(నమస్తే ఉదయం)**

గద్వాల పట్టణంలోని హమాలీ కాలనీలో గల శ్రీ ఆంజనేయస్వామి ఆలయం ముందు ఉన్న నరేందర్ కుమార్ ఇంటిపై బుధవారం సాయంత్రం పిడుగు పడటంతో ఇల్లు పాక్షికంగా దెబ్బతింది. ఈ సంఘటన జరిగిన సమయంలో ఇంట్లోనే ఉన్న కుటుంబ సభ్యులు క్షేమంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న 3వ వార్డు కౌన్సిలర్ నాగులు యాదవ్, వార్డు ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ ఘటనా స్థలాన్ని సందర్శించి, బాధిత కుటుంబ సభ్యులను పరార్శించారు. అయితే ఇదే ఇంటిపై 3నెలల క్రితం పిడుగుపడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## జనసేన తెలంగాణ జాయినింగ్ కమిటీ కన్వీనర్‌గా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం)**



జనసేన పార్టీ తెలంగాణ జాయినింగ్ కమిటీ కన్వీనర్ గా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ నియమితులయ్యారు.గతంలో ఉన్న కమిటీలో అవసరమైన మార్పులు, చేర్పులు చేస్తూ 10 మంది సభ్యులతో సవరించిన జాయినింగ్ కమిటీకి కన్వీనర్ గా ఆయన వ్యవహరిస్తారని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం ప్రకటించింది. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అలాగే రాబోయే ఎలక్షన్లలో జనసేన పార్టీ జెండాను ఎగురవేస్తామని దిమా వ్యక్తం చేశారు..



# హై అలెర్ట్..!

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం)**

పశ్చిమమధ్య ,దానిని ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలోని తీవ్రవాయుగుండం గడిచిన 6 గంటల్లో గంటకు 13 కి.మీ వేగంతో పశ్చిమ దిశగా కదులుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది ప్రస్తుతానికి కళింగపట్నానికి 30 కి.మీ, విశాఖపట్నానికి 90 కి.మీ, గోపాల్‌పూర్‌కు 160 కి.మీ దూరంలో కేంద్రీకృతమైందని వెల్లడించారు. ఇది బుధవారం రాత్రి 11-12 గంటల సమయంలో ఉత్తర కోస్తా -- దక్షిణ ఒడిశా తీర ప్రాంతలైన విశాఖపట్నం-గోపాల్‌పూర్ మధ్య కళింగపట్నం సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని తెలిపారు. ఆర్టీజీఎస్అవేర్-విపత్తుల నిర్వహణ సంస్థ సమన్వయంతో తీవ్ర వాయుగుండంపై క్షేత్రస్థాయిలోని అధికారులకు, ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక సందేశాలను జారీ చేస్తున్నట్లు వెల్లడించారు. తీవ్రవాయుగుండం తీరం దాటినప్పటికి భారీ వర్షాల కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు మరో 48 గంటలు పాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున చెట్లు , హోర్డింగ్స్ వద్ద నిలబడరాదన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని హెచ్చరించారు. ఉత్తరాంధ్రలో కురుస్తున్న భారీ వర్షాలతో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసర సహాయక చర్యల కోసం శ్రీకాకుళంలో 3, అల్లూరి 2, విశాఖ 2, పోలవరం1, అనకాపల్లిలో ఒకటి మొత్తంగా 5 ఎస్డీఆర్ఎఫ్, 4 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ప్రభావిత జిల్లాల్లో సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ప్రజలు సమాచారం కోసం రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 1800 4250101 సంప్రదించాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. గురువారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు,బాపట్ల, పల్నాడు జిల్లాల్లో మోస్తరు వర్షాలు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. బుధవారం సాయంత్రం 7 గంటల నాటికి శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరులో 88.2మిమీ, లక్ష్మీనర్సుపేటలో 73.7మిమీ, ఎన్టీఆర్ జిల్లా పుట్రేలలో 67.6 మిమీ, రెడ్డిగూడెంలో 64.1 మిమీ, ఎ.కొండూరులో 62.8మిమీ, ఏలూరు జిల్లా ఏదులగూడెంలో 57 మిమీ, కృష్ణా జిల్లా పెదయెరుకపాడులో 53.7మిమీ , ఎన్టీఆర్ జిల్లా కొర్లమండలో 50.7మిమీ, చందర్ల 49మిమీ, శ్రీకాకుళం జిల్లా మందసలో 44.7మిమీ చొప్పున వర్షాలు నమోదైనట్లు వివరించారు. మంగళవారం ఉదయం 8:30 గంటల నుంచి బుధవారం ఉదయం 8:30 గంటల వరకు నమోదైన అత్యధిక వర్షపాతం వివరాలు జిల్లా వారీగా వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లా పలాసలో 141మిమీ, అల్లూరి జిల్లా జి.మాడుగులలో 100మిమీ, విశాఖ జిల్లా భీమునిపట్నంలో 97మిమీ, ఏలూరు జిల్లా కొయ్యలగూడెంలో 94మిమీ, పోలవరం జిల్లా కూనవరంలో 91మిమీ, తూర్పుగోదావరి జిల్లా గోపాలపురంలో 89మిమీ, పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో 80మిమీ, అనకాపల్లి జిల్లా సబ్బవరంలో 78మిమీ, కోనసీమ జిల్లా అయినవిల్లిలో 76మిమీ, మన్యం జిల్లా బలిజిపేటలో 75మిమీ చొప్పున నమోదైందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.



# రైతులకు సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

మొదటి పేజీ తరువాయి...

మాట్లాడారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ... ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు వెంటనే అన్ని ప్రాజెక్టుల మోటార్లు ఆన్ చేసి, చివరి ఆయకట్టు వరకు సాగునీరు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, వారి తరఫున గళమెత్తుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను,కార్యకర్తలను ముందస్తు నిర్బంధాలకు గురిచేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, బీచుపల్లి, ఆల్లపాడు ప్రతాప్, చక్రధర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, సోమశేఖర్ రెడ్డి, శ్రీరాములు, అంజి, ప్రహ్లాదు లతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ది దోపిడీ పాలన.. కాంగ్రెస్‌ది సంక్షేమ పాలన

మొదటి పేజీ తరువాయి...

శ్రీనివాస రెడ్డి ప్రసంగించారు.

**మండలంలోని 23 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తాం.**

ప్రస్తుతం ఈ ప్రాజెక్టు ద్వారా తుమ్మల చెరువు నుంచి 4,300 ఎకరాలకు సాగునీరు అందుతుందని,భవిష్యత్తులో అశ్వాపురం మండలంలోని అన్ని ప్రాంతాల పరిధిలో 23 వేల ఎకరాలకు సాగునీరు అందేలా కృషి చేస్తామని వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విజ్ఞప్తి మేరకు అనేక ఏళ్లుగా పెండింగ్లో ఉన్న పులుసు బొంత ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని, అవసరమైన భూసేకరణ, అటవీ క్లియరెన్స్ ను ఆచరణలోకి తెస్తామని అన్నారు.

**గత పాలకుల స్వలాభం కోసం రీ డిజైన్లు**

దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్సార్ హయాంలో ఉమ్మడి జిల్లాలో ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తే బీఆర్ఎస్ పాలకులు రీ డిజైన్ల పేరుతో వేల కోట్లాది రూపాయలను దండుకునేందుకు.సీతారామ ప్రాజెక్టు ను వారి స్వలాభాలకు ఎలా మార్చుకున్నారో అందరికీ తెలిసిన విషయమేనని విమర్శించారు. తమ ప్రభుత్వం వచ్చాక మారేళ్లపాడు ప్రాజెక్టు పూర్తి చేశామని, భవిష్యత్తులో అనేక సాగునీటి ప్రాజెక్టులను రైతులకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. కులమతాలకతీతంగా తమ పాలన సాగుతుండగా బీఆర్ఎస్ వారేమో అసెంబ్లీ దళిత స్పీకర్ తల్లి పట్ల అహంకారపూరిత భాషతో మాట్లాడుతుండటం బాధాకరమని అన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను 3, 4 విడతల్లో కూడా అందజేస్తామని, సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా చూస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మహబూబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్, కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




# వరసగా ఐదు రోజులు బ్యాంకుల బంద్

మొదటి పేజీ తరువాయి...

సమస్యల పరిష్కారం కోరుతూ బ్యాంకు సంఘాలు కొంతకాలంగా నిరసనలు తెలుపుతున్నాయి. ఈ క్రమంలో ఆర్థిక శాఖ సూచన మేరకు మంగళవారం డిప్యూటీ లేబర్ కమిషనర్ తో జరిపిన చర్చలు ఫలప్రదం కాలేదు. ఐదు రోజుల పని విధానం అంశం పరిశీలనలో ఉందని ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ, స్పష్టమైన హామీ లభించకపోవడంతో యూనియన్లు అసంతృప్తి వ్యక్తం చేశాయి.ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు సమ్మె చేపట్టాలని నిర్ణయించాయి. సమ్మెకు ముందు సెప్టెంబర్ 26, 27 తేదీల్లో శని, ఆదివారాలు కావడంతో బ్యాంకులకు సాధారణ సెలవులు ఉన్నాయి. దీంతో మొత్తం ఐదు రోజుల పాటు బ్యాంకింగ్ లావాదేవీలు పూర్తిగా నిలిచిపోనున్నాయి. ఇదే డిమాండ్లతో ఈ నెల 11న కూడా బ్యాంకు సంఘాలు సమ్మె నిర్వహించిన విషయం విదితమే. ఈ పరిణామాల దృష్ట్యా, వినియోగదారులు తమ ముఖ్యమైన ఆర్థిక లావాదేవీలను ముందుగానే పూర్తి చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# రాష్ట్రాలకు ఇన్‌చార్జిల నియామకం

మొదటి పేజీ తరువాయి...

సునీల్ భన్సల్‌కు అప్పగించింది అధిష్ఠానం. స్మృతి ఇరానీ హరియాణా, ఛత్తీస్‌గఢ్‌లకు ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు ఇచ్చింది. బీజేపీ కొత్త ఇన్‌ఛార్జ్‌ల లిస్టులో తెలుగువారికి అవకాశాలు దక్కాయి. సీనియర్ నేత రామ్ మాధవ్ తమిళనాడు బీజేపీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులయ్యారు. సహ ఇన్‌ఛార్జ్‌గా ఎంపీ డీకే అరుణకు అవకాశం కల్పించారు. ఏపీ ఎంపీ పురందేశ్వరికి ఒడిశా ఇన్‌ఛార్జ్‌గా, కర్ణాటక సహ ఇన్‌ఛార్జ్‌గా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లును అధిష్ఠానం నియమించింది.



# రాజీవ్ గాంధీ నగర్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ ఎల్లమ్మబండ రాజీవ్ గాంధీ నగర్ లో శ్రీ సిద్ది వినాయక యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మరియు కాలనీవాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "లివినాయక మండపనికి ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మరియు ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం శ్రీ సిద్ది వినాయక అసోసియేషన్ వినాయక మండపం వద్ద పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కూచిపూడి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. శ్రీ మానస స్కూల్ ఆఫ్ డాన్స్ అధినేత్రి, మాస్టర్ టుమాటి ప్రణవిల శిష్య బృందం చేసిన నృత్య ప్రదర్శన భక్తులను ఎంతో ఆకట్టుకుంది.ఈ కార్యక్రమం అనంతరం చిన్నారుల నృత్య ప్రదర్శన ఎంతో అద్భుతంగా ఉందని ప్రతి ఒక్కరూ అభినందించారు. కాలనీలో ఇలాంటి చక్కటి సాంస్కృతిక ప్రదర్శనను అందించినందుకు ప్రణవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నృత్య ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులందరికీ మెమెంటోలు బహూకరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనివాసులు, మహిళలు నాయకులు, తల్లీతండ్రులు, యువకులు, భక్తులు, మరియు టీం పట్వారి తదితరులు పాల్గొన్నారు.

# మూసాపేట్‌లో ఘనంగా మహాగణపతికి పూజలు

**ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించిన పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బండి రమేష్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 23 ( నమస్తే ఉదయం)**



కూకట్ పల్లి నియోజకవర్గంలోనీ మూసాపేట్ డివిజన్ లోని నవ యువక అసోసియేషన్స్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుడి విగ్రహానికి బుధవారం పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ , కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. భక్తిశ్రద్ధలతో పాటు సామాజిక ఐక్యతను చాటేలా వేడుకలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి పూజా కార్యక్రమాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను, యువతలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ నాయకుడు డాక్టర్ పి. నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పారెడ్డి, సత్యం శ్రీరంగం, ప్రతాప్‌రెడ్డి, కొండలురెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ డివిజన్ల అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, నాగేశ్వర్‌రావు, నరేష్‌కుమార్, అశోక్ ముదిరాజ్, శ్రీనివాస్, వెంకటేష్ యాదవ్ తదితరులు హాజరయ్యారు.



# ఎల్లమ్మబండ నాలుగు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం

**మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చొరవతో ట్రాఫిక్ క్లియర్**


**కూకట్ పల్లి, సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ చౌరస్తా నుండి హౌసింగ్ బోర్డు వెళ్లే ఉషముల్లపూడి ప్రధాన రహదారిలో, ఆల్విన్ కాలనీ ఫేస్-2 నుండి శంషిగూడ వెళ్లే హైటెన్షన్ రోడ్డు నాలుగు రోడ్ల కూడలి వద్ద ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుండడంతో వాహనదారులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయాన్ని స్థానిక ప్రజలు ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ మరియు బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు తో మాట్లాడి సమస్య పరిష్కరించాలని కోరారు.దీనికి స్పందించిన బాలానగర్ ట్రాఫిక్ పోలీసులు వెంటనే అక్కడ సిమెంట్ దిమ్మెలు ఏర్పాటు చేసి యూ-టర్న్ ను మూసివేసి ట్రాఫిక్ సాఫీగా సాగేలా చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించిన బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు గారికి మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టి గౌడ్, లింగం, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# బుధవారం కొనసాగిన వినాయక నిమజ్జనాలు



రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో వినాయకుని లడ్డు ను డ్రా పద్ధతి ద్వారా పొందిన నరేష్ కుటుంబ సభ్యులు



పత్తికుంట లో నిమజ్జనానికి దేవతా మూర్తుల వేషధారణలో వచ్చిన శివరాంపల్లి శ్రీ గాయత్రి స్కూల్ విద్యార్థులు



పత్తికుంట లో గణనాధుని నిమజ్జనం



కాటేదాన్ బంగారు మైసమ్మ దేవాలయం వద్ద వినాయక పూజలలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

**బుద్వేల్, సెప్టెంబరు 23 (నమస్తే ఉదయం):**

రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ లో ప్రతిష్టించిన వినాయకుని లడ్డు వేలం పాట ను వినూత్న రీతిలో చేపట్టారు. వేలం పాట లో పాల్గొనే ఒక్కొక్కరి నుం చి రూ.300 లు తీసుకుని వారికి రశీదు ఇచ్చారు. అలా 121 మంది రూ.300ల చొప్పున చెల్లించి రశీదులు తీసుకున్నారు. అలా తీసుకున్న రశీదులకు వచ్చిన మొత్తం రూ.36,300లకు నవజ్యోతి యూత్ క్లబ్ గణనాధుని లడ్డు కు రశీదుల ను డ్రా తీశారు. ఆ డ్రా లో నరేశ్ కుటంబ సభ్యుల పేరు రావడంతో లడ్డును ఆయనకు అందజేశారు. అంటే నరేశ్ కు రూ. 300లకే వినాయక లడ్డు వచ్చినట్లు అయ్యింది. ఈ తరహ లడ్డు డ్రా కార్యక్రమాన్ని చూసి భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎం శ్రీనివాస్, ఎస్ గంగాధర్, పి ఈశ్వర్ తో పాటు బస్తీ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**వినాయక లడ్డు లకు బలే డిమాండ్ :**


లక్ష్మీగూడ హనుమాన్ దేవాలయం ఆవరణలో ప్రతిష్టించిఇన గణనాధుని లడ్డును రూ.3.51లక్షలకు కాశమోని లక్ష్మణ్ ముదిరాజ్ వేలం పాటలో తీసుకున్నారు. ప్రగతి కాలనీ వినాయక లడ్డును రూ. 2.01లక్షలకు ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు వేలం పాటలో తీసుకున్నారు. లక్ష్మీగూడ కషి యూత్ అసోసియేషన్ వినాయక లడ్డును అడికె వినయ్ రూ.2.05 లక్షలకు సొంతం చేసుకున్నాడు. బుద్వేల్ ఓం కార్ భజన మండలి వినాయకుని లడ్డును రూ.67 వేలకు పెండ్యాల వెంకటేశ్ వేలం పాటలో తీసుకున్నారు.

**మంగళహారతీ తో నిమజ్జనానికి గణనాధుని తరలింపు :**

బుద్వేల్ వర్మ కాలనీ లో ప్రతిష్టించిన గణనాధున్ని మహిళా భక్తులు హారతి ఇచ్చి నిమజ్జనానికి ఊరేగిం పుగా తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో భక్తులు డి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**దుర్గా నగర్ బంగారు మైసమ్మ యువజన సంఘం ఆధ్వర్యంలో .....**

బంగారు మైసమ్మ దేవాలయం లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ పూజలు నిర్వహించారు. చిత్రం లో కాంగ్రెస్ నాయకులు టి ప్రేమదాస్ గౌడ్, సానెం జీవన్ గౌడ్, జె మహేష్ గౌడ్, సీపీఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు జె ఆనంద్ గౌడ్, జె సత్యానందం గౌడ్, జె సాయికిరణ్ శ్రీ సాయి గౌడ్, ప్రభానందం గౌడ్, చందు, రాఘవేంద్ర గౌడ్ , మిట్టు, తేజు, రిత్విక్ గౌడ్, బాల్ రెడ్డి, మారయ్య , అక్కెం కృష్ణ యాదవ్, జి వీర స్వామి, జి కృష్ణ యాదవ్, కళ్యాణ్, లక్ష్మ రెడ్డి , టి బాల్ రాజ్ గౌడ్ , సిరిగల సాయి రోహిత్ గౌడ్, మధు, హరీష్ గౌడ్, తాళ్ల గౌతం గౌడ్ లు కాలనీ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు




హైదర్ గూడ లక్ష్మీనగర్ లో ఉన్న పెరల్ హాస్పిటల్

## డాక్టర్ల నిర్లక్ష్యంతో మూడు రోజుల బాలుడు మృతి, ఆసుపత్రి ముందు బంధువుల ఆందోళన

**బుద్వేల్, సెప్టెంబరు 23 ( నమస్తే ఉదయం)**

తమ వంశంలో 15 సంవత్సరాల తర్వాత జన్మించిన మగ పిల్లవాడు, ఆసుపత్రి డాక్టర్ల నిర్లక్ష్యంతో మరణించడంతో ఆ కుటుంబం తల్లడిల్లిపోయింది. ఆసుపత్రి పై చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ వెంకటేశ్ కథనం ప్రకారం వివరాలు ఈ విదంగా ఉన్నాయి... మైలార్ వుపల్లి కాటేదాన్ కు చెందిన అనిరుధ్ గౌడ్, షాలిని లు భార్యభర్తలు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. తిరిగి షాలిని గర్భంతో ఉండి నవమాసాలు నిండగా మూడు రోజుల క్రితం అత్తాపూర్ హైదర్ గూడ లక్ష్మీనగర్ లో ఉన్న పెరల్ హాస్పిటల్ లో వైద్యం కోసం చేరారు. వారికి ఆదివారం మగపిల్లవాడు జన్మించాడు. ఒక రోజు బాబు బాగానే ఉన్నాడు. ఆసుపత్రిలో చిన్న పిల్లల వైద్యులు లేకపోవడంతో సోమవారం బాలుని ఆరోగ్యం క్షీణించింది. దీంతో పెరల్ హాస్పిటల్ వైద్యులు మంగళవారం సాయంత్రం బాబు ను మెహిదీపట్నం రింగ్ రోడ్డులో ఉన్న అంకుర్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. తల్లిదండ్రులు ఆ బాలుణ్ని అంకుర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొం దుతు బుధవారం మద్యాహ్నం మరణించాడు. బాబు జన్మించిన తర్వాత సరైన వైద్యం అందలేదని అం కుర్ ఆసుపత్రి డాక్టర్లు చెప్పడంతో బాలుని తల్లిదండ్రులు, బందువులు, కుటుంబ సభ్యులు లక్ష్మీనగర్ లోని పెరల్ ఆసుపత్రికి చేరుకుని నిరసన కు దిగారు. ఆసుపత్రి లో చిన్న పిల్లల వైద్యులు సమయానికి లేకపోవడం వల్లే మా బాబు మరణించాడని అనిరుధ్ గౌడ్ వాపోయారు.

### 15 సంవత్సరాల తర్వాత తమ వంశంలో మగ పిల్లవాడు జన్మించాడు : అనిరుధ్ గౌడ్

తమ వంశంలో 15 సంవత్సరాల తర్వాత మగ పిల్లవాడు జన్మించాడని బాలుని తండ్రి అనిరుధ్ గౌడ్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు లో పేర్కొన్నాడు. పెరల్ ఆసుపత్రి డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే తమ బాబు మరణించాడని ఫిర్యాదు లో పేర్కొన్నారు.

కేసు నమోదు చేసుకుని విచారణ చేపడుతున్నాం : ఇన్స్ పెక్టర్ వెంకటేశ్

పెరల్ ఆసుపత్రిలో చిన్న పిల్లల వైద్యులు లేకపోవడంతోనే తమ కుమారుడు మరణించాడని షాలిని, అనిరుధ్ గౌడ్ లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెరల్ ఆసుపత్రి యాజమాన్యం పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ వెంకటేశ్ తెలిపారు.




ఇబ్రహీంపట్నం లోని గిరిజన రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల

## గిరిజన గురుకుల జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం మిగిలిన సీట్లకు నేరుగా ప్రవేశాలు.

**పదవ తరగతి ఉత్తీర్ణులైన బాలురు, బాలికలకు శుభవార్త.**

**బుద్వేల్, సెప్టెంబరు 23 (నమస్తే ఉదయం) :**

హైదరాబాద్, రంగారెడ్డి రీజియన్ పరిధిలోని మేడ్చల్--మల్కాజిగిరి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో ఉన్న గిరిజన గురుకుల జూనియర్ కళాశాలల్లో 2026--27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం మిగిలిన సీట్లకు నేరుగా ప్రవేశాలు కల్పించనున్నట్లు రీజినల్ కోఆర్డినేటర్ కె. నాగార్జున రావు ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన బాలురు, బాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. ఈ నెల 24,25,26 వ తేదీలలో సంబంధిత గిరిజన గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ల ను నేరుగా సంప్రదించి, ఖాళీలు ఉన్న గ్రూపుల్లో మాత్రమే ప్రవేశం పొందవచ్చన్నారు. విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న గ్రూపులో ఖాళీ ఉందో లేదో ముందుగా సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ను సంప్రదించి తెలుసుకోవాలని సూచించారు.

**కళాశాలల వివరాలు :**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం బాలురు ( 9490215948),
రంగారెడ్ జిల్లా కొత్తూరు బాలురు ( 8008883524)
రంగారెడ్డి కందుకూరు బాలురు ( 9490233477),
4 వికారాబాద్ కుల్కచర్ల బాలురు ( 7799579659),
వికారాబాద్ కొడంగల్ బాలురు ( 9392859606),
6 వికారాబాద్, తాండూర్ బాలికలు ( 7989300047),
7 మేడ్చల్--మల్కాజిగిరి జంగామెట్ బాలికలు ( 9440829022),
సంగారెడ్డి జిన్నారం బాలురు ( 9849237238),
సంగారెడ్డి , నారాయణఖేడ్ బాలురు ( 9948787987),
సంగారెడ్డి కంగ్టి బాలురు( 8500481205),
సంగారెడ్డి జహీరాబాద్ బాలికలు ( 9177942309),
సంగారెడ్డి , మునూర్, కరాస్గుట్టి బాలికలు ( 8885609167),
సంగారెడ్డి , కల్హేర్, సిర్గాపూర్ బాలికలు (9494315906),

ఆసక్తి ఉన్న విద్యార్థులు సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ను ఫోన్ ద్వారా సంప్రదించి, ఖాళీల వివరాలు తెలుసుకొని, నిర్దేశిత తేదీలలో కళాశాలకు హాజరై ప్రవేశం పొందవచ్చన్నారు

### రాజేంద్రనగర్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన

# వినాయకుని మండపం వద్ద అన్న ప్రసాదం

**పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి, రగడంపల్లి శ్రావణ్, కె రఘు గౌడ్, ప్రభాకర్ రెడ్డి లు**



రాజేంద్రనగర్ లో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని దర్శించుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పడమటి శ్రీధర్ రెడ్డి, నాయకులు కె రఘు గౌడ్లు..



అన్న ప్రసాదం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

**బుద్వేల్, సెప్టెంబరు 23 (నమస్తే ఉదయం)**

రాజేంద్రనగర్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని మండపం వద్ద బుధవారం రాత్రి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ పాల్గొని వినాయకునికి పూజలు చేసి అన్నప్రసాదం పంపిణీ చేశారు. నిర్వాహకులు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పడమటి శ్రీధర్ రెడ్డి, నాయకులు రగడపల్లి శ్రావణ్, ఎం ప్రభాకర్ రెడ్డి, రాపోలు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



మైలార్ దేవుపల్లి లో కే టీ ఆర్ కు స్వాగతం పలుకుతున్న బీ ఆర్ ఎస్ శ్రేణులు

## కేటీఆర్‌కు మైలార్దేవుపల్లిలో ఘన స్వాగతం

**బుద్వేల్, సెప్టెంబరు 23 (నమస్తే ఉదయం) :**

బాలాపూర్ గణేష్ దర్శనానికి బుధవారం సాయంత్రం మైలార్దేవుపల్లి చౌరస్తా మీదుగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్, ఆ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి వి కార్తీక్ రెడ్డి వెళ్తున్నారని తెలుసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో మైలార్దేవుపల్లి చౌరస్తా కు చేరుకుని కేటీఆర్ కు స్వాగతం పలికారు. కేటీఆర్ జిందా బాద్, బీఆర్ఎస్ జిందాబాద్, కాబోయే సీఎం కేటీఆర్ అంటు నినాదాలు చేశారు. కేటీఆర్ కు, పి కార్తీక్ రెడ్డికి స్వాగతం పలికిన వారిలో నాయకులు ఎస్ వెంకటేశ్. డి రమేశ్ ముదిరాజ్, అక్కెం రాఘవేందర్ యాదవ్, ఎర్రాళ్ల యాదయ్య, ముఖీద్ చందా, పోరెడ్డి ధర్మారెడ్డి, లక్ష్మీరాజ్, మైసరెడ్డి, శ్రీకాంత్రెడ్డి, వెంకట్ రెడ్డి, కొంపల్లి జగదీశ్, తదితరులు ఉన్నారు.



మొక్కలు నాటుతున్న నిర్మాణ సంస్థ ప్రతినిధులు

## అగ్రి వర్సిటీలో నిర్మాణ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ప్రత్యేక హరిత హారం

**బుద్వేల్, సెప్టెంబరు 23 (నమస్తే ఉదయం):**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్ లో నిర్మాణ స్వచ్ఛంద సంస్థ సహకారంతో అటవీ జాతులకు చెందిన మొక్కలను అగ్రో ఫారెస్ట్రీ వ్యవసాయ క్షేత్రంలో బుధవారం నాటారు. గత రెండు సంవత్సరాలుగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్మాణ స్వచ్ఛంద సంస్థ సహకారంతో అరుదైన ఆటవీ మొక్కలను నాటి ఔషద మొక్కల వనం, పండ్ల తోటలు, సహజ రంగు మొక్కల వనం, మిశ్రమ అటవీ జాతుల మొక్కల వనం, మహగణి వనం, శ్రీగంధం వనం మొదలుగనవి ఏర్పాటు చేస్తున్నామని వర్శిటీ అధికారులు తెలి పారు. బుధవారం జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో డాక్టర్ ఎం బలరాం, డాక్టర్ వి రాములు, సీమ పద్మన్, అనురాధ పుల్ల, డాక్టర్ ఏవీ రామాంజనేయులు, డాక్టర్ డి విజయలక్ష్మీ, తిరుపతి, సూర్య నిఖిల్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.




## కొండాపురంలో ట్రైనీ కలెక్టర్ పర్యటన

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23(నమస్తే ఉదయం)**

కే టీ దొడ్డి మండల పరిధిలోని కొండాపురం గ్రామాన్ని ట్రైనీ కలెక్టర్ రాజకుమార్, ఎంపీడీఓ రమణరావు,ఎంపిఓ రామన్ గౌడ్ తో కలిసి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పవన్ కుమార్రెడ్డి గ్రామంలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను ట్రైనీ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం సమర్పించారు. అనంతరం గ్రామస్తులు, యువతతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు.కుల, మత వివక్షలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంతో కలిసికట్టుగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ట్రైనీ కలెక్టర్ పిలుపునిచ్చారు. గ్రామంలో విద్యను ప్రోత్సహించాలని, యువత చొరవ తీసుకుని సాయంత్రం వేళల్లో ఉచిత ట్యూషన్లు నిర్వహించేలా చూడాలని సూచించారు.అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేశారు. జెడ్పీహెచ్ ఎస్ లో సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ రూమ్లను విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంచాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.యూపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ విన్నవించగా, ఈ సమస్యను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,గ్రామస్తులు ఉన్నారు.

# తరగతి గదిలో దేశ భవిష్యత్తు నిర్మాణం : ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి




## పటాన్ చెరులో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనప్రైవేట్ పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు

## 200 ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**పటాన్ చెరు, సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం)**

:పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో పటాన్చెరు నియోజకవర్గ స్థాయి ప్రైవేట్ పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 200 మందిని విశేషంగా సన్మానించారు. కార్యక్రమంలో మాట్లాడిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఒక దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందని అన్నారు. ప్రతి విద్యార్థిని భావి భారత పౌరుడుగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులు నవ సమాజ నిర్మాతలని కొనియాడుతూ, విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలు, కుటుంబ బంధాలు, సమాజంలో వస్తున్న మార్పులను తెలియజేస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. పటాన్చెరు నియోజకవర్గంలో అధిక శాతం పేద, మధ్యతరగతి కుటుంబాలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలలకు పంపుతున్నాయని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలల పోటీ ఉన్నప్పటికీ ప్రైవేట్ పాఠశాలలు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాయని అభినందించారు. ప్రతి రంగంలో నియోజకవర్గానికి వన్నె తెచ్చేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. గత 25 సంవత్సరాలుగా ప్రభుత్వ, ప్రైవేట్ తేడా లేకుండా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించి ఉపాధ్యాయులను సన్మానించడం తనకు అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో మొబైల్ వాడకం అత్యంత ప్రమాదకరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. టెక్నాలజీని సరిగా ఉపయోగించుకుంటే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని, దుర్వినియోగం చేస్తే సమాజానికి ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల రక్తదాన శిబిరం అభినందనీయం: కలెక్టర్ ప్రతీక్ జైన్

### టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు యాదగిరికి సత్కారం

**పటాన్ చెరు,సెప్టెంబర్ 23( నమస్తే ఉదయం):**

జర్నలిస్టులు సామాజిక బాధ్యతతో రక్తదాన శిబిరం నిర్వహించడం ఎంతో అభినందనీయమని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కొనియాడారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యుజె –ఐజెయు)జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రశంసిస్తూ, బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఆయనను శాలువాతో సత్కరించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జన్మదినం నాడు ఆడంబరాలకు పోకుండా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచారని "వెల్ డన్ యాదగిరి.. గుడ్ జాబ్" అంటూ అభినందించారు. నిత్యం ప్రజా సమస్యలపై వార్తలు రాసే జర్నలిస్టులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తుందన్నారు. డీపీఆర్వో విజయలక్ష్మి మాట్లాడుతూ రక్తదానం ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందని పేర్కొన్నారు.తమ యూనియన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులోనూ మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు ప్రభాకర్, నాయకులు నజీర్, లక్ష్మణ్, సంతోష్ గౌడ్, శ్రీకాంత్, ఇర్ఫాన్, విజయరాజు, మహేష్, శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభ స్కూల్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**పటాన్ చెరు, సెప్టెంబర్ 23( నమస్తే ఉదయం):**

జిన్నారం మున్సిపల్ కేంద్రంలో గల ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. ఈ మేరకు బుధవారం పటాన్ చెరు నియోజకవర్గస్థాయిలో జిఎంఆర్ కన్వెన్షన్ లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ కు చెందిన కార్తీక్ రాజ్ అందుకున్నారు. ప్రశంసా పత్రం జ్ఞాపిక శాలువాతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా సన్మానం అందుకోవడం ఆనందంగా ఉందంటూ కార్తీక్ రాజ్ సంతోషం వెలిబుచ్చారు. ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దుతూ వారి బంగారు భవితకు బాటలు వేస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా సత్కారం పొందడం అభినందనీయమని ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.



## ఆత్మహత్యలను ప్రేరేపిస్తున్నా వడ్డీ వ్యాపారులు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 23(నమస్తే ఉదయం):**

జిల్లాలో సామాన్యుల అవసరాల ఆసరాగా గిరి గిరి వడ్డీ వ్యాపారుల ఆగడాలకు హద్దు లేకుండా పోతుంది. అధిక వడ్డీ పెనాల్టీ నిలువు దోపిడీకి పాల్పడుతున్న వైనం గ్రామాల్లో అధిక వడ్డీ వ్యాపారం ఏదేచ్ఛగా జరుగుతుంది. నిర్ణిత సమయంలో అప్పులు చెల్లించని పక్షంలో వేధింపులకు పాల్పడుతూ ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్నారు.

**అప్పుగా ఇచ్చే వాయిదా పద్ధతులు.**

వారానికి లేదా కొన్ని నెలలు కాపుగా ఇస్తూ వందకు 10 రూపాయల చొప్పున వడ్డీతో దోచుకుంటున్నారు గడువు దాటకముందే హెచ్చరికలు జారీచేసి ఫోన్ చేసి మానసిక వేదనకు గురి చేస్తూ ఇరుగుపొరుగు వారి దగ్గర పరువు తీస్తూ ఇంటి సభ్యుల వారి సంబంధీకులను అసభ్య పదజాలాలతో దూషిస్తూ మానసిక వేదనకు గురి చేస్తున్నారు. చేసేది మీ లేక బాధితులు మరోచోట అప్పు చేసి వడ్డి కట్టాల్సిన పరిస్థితి ఇలా చిన్న పాటి అవసరాల కోసం చేసిన అప్పులతో కుటుంబాలు చితికి పోతున్నాయి.

**తనఖా పెట్టుకుని...**

అప్పులు ఇచ్చేటప్పుడు ప్రమీసరీ నోటు మధ్యవర్తి ఉంటున్నా పత్రములులో ఎంత వడ్డీ అన్నది వివరాలు రాయడం లేదు. కొంతమంది సామాన్యుల అవసరాన్ని పసికట్టి వాహనాలు, బంగారు ఆభరణాలు ,తనకా పెట్టించుకుంటున్నారు, ఒకవేళ నిర్ణిత సమయంలోపు అప్పు చెల్లించని పక్షంలో ఆ వస్తువులు అమ్ముకుంటున్నారు. అంతటితో ఆగకుండా మీరు ఇంకా మాకు డబ్బు చెల్లించాల్సి ఉందంటూ వేదనలు గూరిచేస్తున్నారు.


**వడ్డీ వ్యాపారుల అధిక వడ్డీ వసూలు చేసి పద్ధతి**

వడ్డీ వ్యాపారులు తనక పెట్టుకునే వస్తువు మార్కెట్ ధరలో 100% శాతం ఉంటె వస్తువు విలువలో 30%శాతం వరకే అప్పుగా ఇస్తున్నరు. అప్పుతీసుకున్న బాధితుని గడువు పూర్తి కాగానే వడ్డీ వ్యాపారి రోజుల వ్యవది తమకు నచ్చిన సమయమును ఇది నిర్దిష్ట సమయం అంటూ హుకుం జారీ చేసి ఆ సమయం దాటాగానే పెనాల్టీగా రోజుకు 500 రూపాయలు వేసి బాధితునికి ఇచ్చిన అసలు డబ్బుకు తనక పెట్టుకున్న వస్తువు అమ్మేసి వ్యాపారి లబ్దిపొంది. పెనాల్టీగా వేసిన డబ్బులను అసలు డబ్బులుగా చూపెడుతూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు.

**పోలీసులను నిఘా కరువు**

పట్టణానికి చెందిన వ్యాపారులు గ్రామాల్లోకివచ్చి నిరక్షరాస్యులను ఆసరాగా చేసుకుని అప్పులు ఇస్తున్నారు. 5000 రూపాయలు అప్పుగా ఇచ్చి గడువు దాటితే పెనాల్టీ 200 రూపాయలు , వారానికి చొప్పున 500, 13 వారాలు చెల్లించాలి అప్పుగా తీసుకున్న 5000 కు వడ్డీ 6,500 అన్యాక్రాంతంగా వసూలు చేసిన దాఖలాలు ఉన్నాయి. చేసేదేమీ లేక పోలీసులను ఆశ్రయిద్దాం అనుకుంటే వడ్డీ వ్యాపారులు నెలనెల పోలీసులకు మామూలు చెల్లిస్తున్నట్లు వీరి ఆగడాలను చూసి చూడకుండా వదిలేస్తున్న ఆరోపణలు ఉన్నాయి. మితిమీరిన వడ్డీ వ్యాపారం చేసేవారిని గుర్తించి వారిపై తగు చర్యలు తీసు కోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.





## అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో గణనాధుల నిమజ్జన మహోత్సవ వేడుకలు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 23(నమస్తే ఉదయం):**

దేవదేవుడైన శ్రీ విఘ్నేశ్వరుడి నవరాత్రి ఉత్సవాలు చాలా గొప్పగా, వైభవంగా వేద బ్రాహ్మణుల మార్గదర్శకమున చాలా విజయవంతంగా జరిగాయి. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో నిర్వహించినటువంటి గణనాధునుల నిమజ్జనోత్సవ వేడుకలకు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 9 రోజులుగా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లోని గణనాథుడి మండపాలలో వివిధ రకాల పూజా కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో విద్యార్థుల ఉత్సాహం నడుమ నిర్వహించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని, ఆ గణనాధుని ఆశీస్సులతో విద్యార్థులు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ప్రతి ఒక్కరూ భగవంతుని నామస్మరణ చేయాలని భగవంతుని సేవలో తరించాలని చెప్పారు. భగవంతుని సంకల్పంతో ఈ సంవత్సరం కూడా అన్ని ప్రాంగణాల్లో మట్టి గణపతులను ప్రతిష్టించడం జరిగిందని వారు చెప్పారు నిమజ్జన మహోత్సవంలో భాగంగా సిబ్బంది చేసినఘనంగా నృత్యాలు ఆకట్టుకున్నాయి మరియు నరేందర్ రెడ్డి ని భుజాన ఎత్తుకొని ఆనందాన్ని రెట్టింపు చేశారు విద్యార్థినిలు మేము సైతం గణనాధునికి అద్భుతమైన నృత్యాలతో వీడ్కోలు పలికారు. ప్రాంగణాలు అన్నియు జై బోలో గణేష్ మహరాజ్ కీ, జై జై గణేశా.... బై బై గణేశా నినాదాలతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలల విద్యా సంస్థల ప్రిన్సిపల్ సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.



## ఈనెల 30న సీఎం రేవంత్ రెడ్డి

# సిరిసిల్లకు రాక

### సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్ పి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 23(నమస్తే ఉదయం):**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు పూర్తయిన నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఈనెల 30న జరిగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభ నిర్వహణకు కసరత్తు మొదలైంది. లక్షమంది లక్ష్యంతో భారీ సభకు కాంగ్రెస్ పార్టీ సన్నాహాలు చేస్తుండడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ మొదలైంది. శాసనసభ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భూ కుంభకోణాలు, అక్రమాలు, అసైన్డ్ భూములు ప్రైవేటు వ్యక్తుల పట్టాలుగా మారిన వ్యవహారం ప్రస్తావిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో 8 వేల ఎకరాల అక్రమ భూములను గుర్తించినట్లు ప్రకటించడం ఆ క్రమంలో సిరిసిల్లలో నిర్వహిస్తున్న సభ ప్రత్యేకతగా మారింది. గత ప్రభుత్వం హయాంలో అత్యధికంగా భూ ఆక్రమణలు ధరణిని అడ్డుపెట్టుకొని అక్రమాలు చోటుచేసుకున్నాయంటూ వస్తున్న ఆరోపణ నేపథ్యంలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు రాజన్న సిరిసిల్ల జిల్లాలో పొలిటికల్ హీట్‌గా మార్చింది. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు మాజీ మంత్రి కే తారకరామారావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లలో పలుకుబడి భూములపై అక్రమాల ఆరోపణలు వచ్చిన క్రమంలో జరగనున్న సీఎం రేవంత్‌రెడ్డి సభ వైపు జిల్లా ప్రజల ఆసక్తిగా చూస్తున్నారు. జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి ఇచ్చే వరాలకంటే.. బీఆర్ఎస్ నేతలపై ఎలాంటి విషయాలపై ప్రస్తావిస్తారు.. ఇంకా భూముల అక్రమాలు బయట పెడతారా.. చట్టపరమైన చర్యలకు ఆదేశాలు ఇస్తారా..? అనే చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రి సభ జిల్లాలో మాత్రం హాట్ టాపిక్‌గా మారిపోయింది. ముఖ్యమంత్రి షెడ్యూల్ ఖరారు కావడంతో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మృత్యుంజయం ఇతర ముఖ్య నాయకులు సభ ఏర్పాట్లపై దృష్టి పెట్టారు. మంగళవారం సిరిసిల్లలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. జన సమీకరణపై చర్చించారు. సిరిసిల్ల మొదటి బైపాస్ రోడ్డు రగుడు కలెక్టరేట్ చౌరస్తాకు దగ్గరలో స్థలాన్ని పరిశీలించారు. సల పరిశీలనలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గీతేతో పాటు అదనపు కలెక్టర్ నగేష్, డీఎస్పీ నాగేంద్రచారి, రెవెన్యూ, పోలీస్ అధికారులు ఉన్నారు. కలెక్టర్, ఎస్పీలతో సభ కోసం చేయాల్సిన ఏర్పాట్లపై ఆది శ్రీనివాస్ చర్చించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు, పార్టీ శ్రేణులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లు, భద్రత, పార్కింగ్, ట్రాఫిక్, హెలిపాడ్ ఇతర అంశాలపై కలెక్టర్, ఎస్పీ, ప్రభుత్వ విప్‌లు చర్చించారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా వివిధ ప్రారంభోత్సవాలు, అభివృద్ధి పనులను చేపట్టే దిశగా ఏర్పాటు చేస్తున్నారు. సభకు రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా లక్ష మందిని సభకు తరలించే లక్ష్యంగా పెట్టుకోగా ప్రధానంగా ఇందిరా మహిళా శక్తి భవనం ప్రారంభోత్సవం నేపథ్యంలో ఎక్కువ సంఖ్యలో స్వశక్తి సంఘాల మహిళలను సభకు తరలించే ప్రయత్నంలో ఉన్నారు. మరోవైపు సిరిసిల్లలో తొలిసారిగా ముఖ్యమంత్రి హోదాలో నిర్వహిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలని సంకల్పంతో కాంగ్రెస్ శ్రేణులు ఉన్నారు. పదేళ్ల పాలల్లో జరిగిన విధ్వంసాన్ని ముఖ్యమంత్రి సిరిసిల్ల సభ ద్వారా వివరిస్తారని కాంగ్రెస్ శ్రేణులు చెబుతున్నారు. సభ విజయవంతం చేయడం ద్వారా ప్రజల్లోకి, రాజకీయ వర్గాల్లోకి బలమైన సందేశం ఇవ్వాలని సంకల్పంతో కాంగ్రెస్ కనిపిస్తోంది. బీఆర్ఎస్‌కు బలమైన పట్టున్న సిరిసిల్ల నియోజకవర్గంలో సభ ద్వారా కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహం నింపి ముందుకు నడిపించాలనే సంకల్పాన్ని పెట్టుకున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733